
ముషీరాబాద్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎంపీ అనిల్ కుమార్ యాదవ్


ముషీరాబాద్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, తదితరులు


అరుంధతీనగర్‌లో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ప్రొ.కోదండరామ్, నరసయ్య, మెరుగు శ్రీనివాస్, రవీందర్‌యాదవ్


శ్రీరమణ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ వీహెచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఘనంగా అంబేడ్కర్ జయంతి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా డివిజన్లలో, వాడవాడల్లో అంబేడ్కర్ విగ్రహాలకు, ఆయన చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. అన్నదానాలు చేశారు. పండ్ల పంపిణీ, వైద్యశిబిరాల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంపీలు కిషన్‌రెడ్డి, డా.లక్ష్మణ్, అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంపీలు వి.హనుమంతరావు, అంజన్‌కుమార్‌యాదవ్, అరుణోదయ సంస్థ నాయకురాలు విమలక్క, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు కె.రవిచారి, యాకర అమృత, కన్నె ఉమాదేవి, దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు వి.శ్రీనివాస్‌రెడ్డి, వనం రమేష్, మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్, బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, ఎడ్ల హరిబాబు యాదవ్, టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జంగం దశరథ్, తెలంగాణ బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు కేపీ.మురళీకృష్ణ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం.అరవింద్‌కుమార్‌యాదవ్, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ, వివిధ సంఘాల నేతలు, నాయకులు, తదితరులు పాల్గొని అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. భారత జాతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

- ముషీరాబాద్/ అంబర్‌పేట జోన్‌బృందం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి)


అరుణోదయ సంస్థ ఆధ్వర్యంలో అంబేడ్కర్, జార్జిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విమలక్క, పీడీఎస్‌యూ నాయకులు



బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న ప్రొ.విష్ణుప్రియ, అధ్యాపకులు


ఆర్టీసీ కళాభవన్‌లో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలోఎండీ సజ్జనార్‌ను సన్మానిస్తున్న డైరెక్టర్లు


ముషీరాబాద్ శక్తి యూత్ అసోసియేషన్ వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు


బీజేపీ నగర కార్యాలయంలో నివాళులర్పిస్తున్న జీహెచ్‌ఎంసీ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.గౌతమ్‌రావు, దీపక్‌రెడ్డి తదితరులు


తెలంగాణ ప్రజాసాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఎస్‌వీకేలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న భూపతి వెంకటేశ్వర్లు తదితరులు


టీడీపీ నగర కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్‌కుమార్‌గౌడ్, సాయిబాబా తదితరులు


శ్రీరమణ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమంలో భోజనం వడ్డిస్తున్న ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య, అంబర్‌పేట సీఐ అశోక్


నేతాజీనగర్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్


అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తాలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్


రాంనగర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గోపాల్, శ్యాంసుందర్ చిట్టి తదితరులు


కృష్ణానగర్‌లో అంబర్‌డ్కర్ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటేష్


సీపీఎం ఆధ్వర్యంలోజనజాతర ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శి పద్మజ, పోటీపరీక్షల అభ్యర్థులు


భోలక్‌పూర్ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు దంత పరీక్షలు చేస్తున్న గాంధీ ఆస్పత్రి రిటైర్డ్ డెంటల్ సర్జన్ డాక్టర్ నాగేశ్వర్‌రావు

దంత సంరక్షణతో మెరుగైన ఆరోగ్యం

ముషీరాబాద్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): దంత సంరక్షణ వల్ల మెరుగైన ఆరోగ్యం సాధ్యపడుతుందని గాంధీ ఆస్పత్రి రిటైర్డ్ డెంటల్ సర్జన్ డాక్టర్ ఓ నాగేశ్వర్‌రావు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని భోలక్‌పూర్‌లోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో డాక్టర్ రావూస్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్, డాక్టర్ ఓ ఎన్ రావు చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నాగేశ్వర్‌రావు విద్యార్థినులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత డాక్టర్‌లు అశోక్, దేవరాజ్, మహేష్, అక్షయ్, హాస్టల్‌వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల శాంతి ర్యాలీ



అంబర్‌పేట నియోజకవర్గం చర్చ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బేతేల్ గాస్పెల్ చర్చి సహకారంతో అలీకేఫ్ చౌరస్తా శాంతిర్యాలీని క్రైస్తవులు ప్రారంభించి ఉప్పల్ వరకు నిర్వహించారు. క్రైస్తవులకు రక్షణ కల్పించాలని, మతసామరస్యాన్ని కాపాడాలని కోరుతూ పాటలు పాడుతూ ఆయా కూడళ్లలో దేశం, రాష్ట్రం కోసం, ప్రభుత్వాల కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో జి.వరకుమార్, వల్లబ్, బిషప్ కె.సుధాకర్, క్రైస్తవ పెద్దలు, మహిళలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

- గోల్నాక, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి)

కాచిగూడలో మహిళ అదృశ్యం


సంధ్య

బర్కత్‌పుర, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): భర్తతో గొడవపడిన భార్య అదృశ్యమైంది. ఈ సంఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్‌ఐ డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం... సూర్యాపేటకు చెందిన శ్రీను భార్య సంధ్య(32)తో కలిసి రత్నానగర్‌లో నివాసం ఉంటున్నారు. ఆదివారం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. అదేరోజు రాత్రి భార్య ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. ఈ మేరకు భర్త సోమవారం కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

లిఫ్ట్ గుంతలో పడి గాయాలైన వాచ్‌మన్ మృతి

బర్కత్‌పుర, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): లిఫ్ట్ గుంతలో పడి గాయాలైన వాచ్‌మన్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. కాచిగూడ పీఎస్ ఎస్‌ఐ పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేటకు చెందిన సుభాష్ (48) కుత్బీగూడలో ఇంటి యజమాని వినోద్ నూతనంగా నిర్మిస్తున్న ఇంటికి వాచ్‌మన్‌గా చేస్తున్నాడు. ఈ నెల 7న ప్రమాదవశాత్తు లిఫ్ట్ గుంతలో పడి గాయాలపాలైన విషయం విదితమే. అతన్ని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ పి.రవికుమార్ తెలిపారు.

బీఆర్‌ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో నిర్వహించే బీఆర్‌ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ పిలుపునిచ్చారు. సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని శెట్టి బలిజ ఫంక్షన్ హాలులో బీఆర్‌ఎస్ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ ప్లీనరీ రజతోత్సవ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఇంటింటికీ వివరిస్తూ గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని ఆరు డివిజన్‌ల నుంచి వేలాదిగా వరంగల్ సభకు తరలివచ్చేలా ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ముఠాజైసింహ, బీఆర్‌ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎన్‌డీ సాయికృష్ణ, వల్లాల శ్రీనివాస్‌యాదవ్, కాటారం దినేష్, బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు ఆర్.రాంచందర్, రాజుయాదవ్, సాజిద్, అన్వర్, ప్రభాకర్, సురేష్, స్వామి, రవియాదవ్, రాజేష, మాధవి, డివిజన్ ఇన్‌చార్జి దీన్‌దయాల్‌రెడ్డితోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే ముఠాగోపాల్ నివాళులు అర్పించారు.


గాంధీనగర్ డివిజన్ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

బీఆర్‌ఎస్ సభకు తరలి రావాలి

చిక్కడపల్లి: వరంగల్‌లో ఈనెల 27వ తేదీన నిర్వహించనున్న బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం బీఆర్‌ఎస్ గాంధీనగర్ డివిజన్ విస్తృతస్థాయి సమావేశం డివిజన్ అధ్యక్షుడు ముదారపు రాకేష్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పార్టీ యువ నాయకుడు ముఠా జైసింహాతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు మాధవ్, నరేష్, ప్రధానకార్యదర్శి పోతుల శ్రీకాంత్, పున్న సత్యనారాయణ, శ్రీనివాస్, జి.పరశురామ్, శ్రీనివాస్‌గుప్త, రవి, గిరి, పి.రాజ్‌కుమార్, జహంగీర్, శ్రీధర్‌రెడ్డి, ఎస్టీ ప్రేమ్, బత్తుల కిరణ్‌కుమార్, బన్ని, విఠల్, శేఖర్, యాదగిరి, క్రాంతి, సాయియాదవ్, సర్వతి, అరుణశ్రీ, స్వరూప, వనజ, సుధ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం గడువు పొడిగించాలి

- ముషీరాబాద్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు శ్రీధర్‌చారి

ముషీరాబాద్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమానికి ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల స్వీకరణ గడువును మరింత పొడిగించాలని ముషీరాబాద్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పి.శ్రీధర్‌చారి డిమాండ్ చేశారు. సోమవారం ముషీరాబాద్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అర్హులైన దరఖాస్తుదారులు వివిధ పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలజారీలో తహసీల్దార్ కార్యాలయాల్లో ఇబ్బందులు ఏర్పడుతున్నందున్న దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచాలని కోరారు. ముఖ్యంగా పండుగలు, సెలవులు అధికంగా రావడం వల్ల ధ్రువీకరణ పత్రాల జారీలో తీవ్రజాప్యం జరిగిందన్నారు. ఇప్పటికే వందలాది మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోలేక ఆందోళన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 14 వరకే విధించిన గడువును పెంచాలన్నారు. ఇప్పటికే అనేక మంది ముషీరాబాద్, అంబర్‌పేట తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ధ్రువపత్రాల కోసం తిరుగుతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు వీరేశ్, శివకుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

శ్రీవిజయగణపతి దేవస్థానంలో ధ్వజస్తంభ పున:ప్రతిష్ఠాపన


విద్యానగర్ టీఆర్‌టీకాలనీలో శ్రీవిజయగణపతి దేవస్థానంలో సోమవారం ధ్వజస్తంభ పున:ప్రతిష్ఠాపన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజశేఖర్, నాగరాజు, రమేష్, ధ్వజస్తంభ దాతలు డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సునీత దంపతులు, నల్లమిల్లి పేద రామకృష్ణారెడ్డి దంపతులు - రాంనగర్, ఆంధ్రజ్యోతి


కల్యాణరథోత్సవం నిర్వహిస్తున్న పూజారులు

వైభవంగా సీతారాముల కల్యాణ రథోత్సవం

చిక్కడపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వైభవంగా, సీతారాముల కల్యాణ రథోత్సవం జరిగింది. చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న ఆలయ తృతీయ వార్షికోత్సవాలు, బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా రథోత్సవం చిక్కడపల్లి, వివేక్‌నగర్, అశోక్‌నగర్ ప్రాంతాల్లో నిర్వహించారు. ఆలయ ఈవో దేవనాథం, పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ జానకి సుధాకర్, సభ్యులు మురికి గణేశ్, ముఖ్యఅర్చకులు బుగ్గా లక్ష్మీపతిశర్మ ఏర్పాట్లను పర్యవేక్షించారు.


ముషీరాబాద్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్, తదితరులు

ఎస్సీ వర్గీకరణ అమలు పట్ల హర్షం

ముషీరాబాద్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి జీవోను జారీచేశారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.అరవింద్ కుమార్‌యాదవ్ అన్నారు. సోమవారం ముషీరాబాద్ చౌరస్తాలో నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన అరవింద్ కుమార్ యాదవ్ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి పటాకులు కాల్చి మాట్లాడారు... ఎస్సీ ఉప కులాల మూడు దశాబ్దాల కాలం నుంచి చేస్తున్న న్యాయమైన పోరాటానికి ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తూ దళితుల చిరకాల వాంఛను నెరవేర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు పెండం శ్రీనివాస్ యాదవ్, పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి డి.వెంకటేష్, నగరకార్యదర్శి రాజ్‌దీప్, గ్రేటర్ ఉపాధ్యక్షుడు సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగాల శ్రీకాంత్‌గౌడ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు చారి, మాజీ కార్పొరేటర్లు వాజీద్ హుస్సేన్ ఆర్ కల్పన యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు జెనిగె శ్రీనివాస్‌యాదవ్, రామకృష్ణ ముదిరాజ్, మారిశెట్టి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.


మాళవిక ఆనంద్‌ను సన్మానిస్తున్న తెలుగు ఫైన్ ఆర్ట్స్ సొసైటీ ప్రతినిధులు

యూఎస్‌లో ఉగాది వేడుకల్లో మాళవిక గానం

చిక్కడపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): తెలుగు ఫైన్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 12న యూఎస్ న్యూజెర్సీలో జరిగిన ఉగాది వేడుకల్లో చిక్కడపల్లి ప్రాంతానికి చెందిన ప్రముఖ క్లాసికల్ సింగర్, ఆలిండియా రేడియో గ్రేడెడ్ ఆర్టిస్ట్ మాళవిక ఆనంద్ మధురంగా గానం చేశారు. ఈ వేడుకల్లో పాల్గొనడానికి మాళవిక ఆనంద్ ఆహ్వానాన్ని అందుకున్నారు. ఈనెల 9వ తేదీన అమెరికా వెళ్లిన ఆమె గానవిభావరి నిర్వహించి శ్రోతలను రంజింపచేశారు. మాళవిక ఆనంద్‌ను నిర్వాహకులు సన్మానించారు.

భోలక్‌పూర్‌లో విద్యుత్ దీపాల మరమ్మతు


భోలక్‌పూర్ డివిజన్ రంగానగర్‌లో కొంతకాలంగా వెలగని వీధి దీపాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయడంతోపాటు మరికొన్ని వాటికి మరమ్మతు పనులు సోమవారం నిర్వహించారు. విద్యుత్‌శాఖ ఏఈ సంతోష్ ఆనంద్, భోలక్‌పూర్ కార్పొరేటర్ గౌస్ ఉద్దీన్ పాల్గొన్నారు. - (ముషీరాబాద్, ఆంధ్రజ్యోతి)